

సేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 29, మే 2025 పేజీలు - 8

# నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## నకిలీ విత్తనాలు అమ్మితే నమోదు చేస్తాం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి నల్గొండ జిల్లాలోకి నకిలీ విత్తనాలు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేయాలని, నకిలీ విత్తనాలు అమ్మేవారి పై దాడులు నిర్వహించి కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బయటి ప్రాంతం నుండి ఎట్టి పరిస్థితులలో జిల్లాకు నకిలీ విత్తనాలను రానీయవద్దని ఆమె అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వరి, పత్తితో పాటు, ఇతర ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలు పండించేందుకు ఎక్కువగా అవకాశం ఉందని, ఈ సంవత్సరం ముందుగానే వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు పంటలు వేసుకునేందుకు ముందే చర్యలు తీసుకుంటారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని విత్తనాలు అమ్మే వారు రైతులకు కల్తీ విత్తనాలు అమ్మి మోసం చేసే అవకాశం ఉందని, అందువల్ల నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయ సంచాలకులు, సబ్ ఇన్స్‌పెక్టర్లు వారివారి పరిధిలో నకిలీ విత్తనాల సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందుగానే అవసరమైన అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. అనుమతి ఉన్న డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనాలని, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనవద్దని చెప్పారు. జిల్లాలో 140 మంది గజిటెడ్ అధికారులు వ్యవసాయ శాఖలో పని చేస్తుండగా, జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి 97 మందిని అదనంగా జిల్లాకు నియమించేందుకు

మిగతా 3లో

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు..

## రైతులు గుర్తింపు పొందిన డీలర్ల నుండి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి

## కల్తీ విత్తనాలు అరికట్టేందుకు టాస్క్‌పోర్స్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ సెంటర్, సూర్యాపేట మార్కెట్‌లో ఉన్న ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులకి సూచించారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కి సరిపడే కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, యస్‌పికె లాంటి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఏ రకం పత్తి విత్తనాలపై ఆసక్తి చూపిస్తున్నారనే విషయాన్ని ఆరా తీశారు. అనంతరం సూర్యాపేట పట్టణ వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న ఎరువుల దుకాణాలను పరిశీలించి మాట్లాడారు. గుర్తింపు పొందిన డీలర్లు ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని తెలిపారు. కల్తీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లాలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో టాస్క్‌పోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు జిల్లా అంతట ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు అమ్మేవారిని గుర్తించటం జరుగుతుందని అన్నారు. రైతులకి సక్రమంగా ఎరువులు, విత్తనాలు పంపిణీ చేసేలా సూచనలు చేయడం జరిగిందని గుర్తింపు పొందిన డీలర్లు

మిగతా 3లో

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం 7 గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్ర నామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కేటాయించాలి

## బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో బుధవారం గాంధీ నగర్ యాదవ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సూచన మేరకు బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదించడాని స్వాగతిస్తూనే ఆ బిల్లుకు చట్టబద్రత కల్పిస్తూ వెంటనే జీవో జారీ చేసి స్థానిక సంస్థల్ల ఎన్నికలు నిర్వహించాలని నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుండి డిమాండ్ చేస్తామన్నారు. కేంద్రానికి పంపినామని అక్కడి నుండి జవాబు రాలేదని కేంద్రం పై నెట్టి పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని చెప్పి స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాల కు తీవ్ర అన్యాయం చేసినట్లని ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటి నుండి భర్తీచేసిన ఏ నామినేట్ పోస్టుల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేదు మంత్రివర్గంలో గాని నామినేటెడ్ పోస్టులో కార్పొరేషన్‌లో గాని తీవ్ర అన్యాయం చేసింది కావున ఇప్పుడు కేటాయిస్తామంటే చెప్తే మేము నమ్మే పరిస్థితిలో లేము ఇది బీసీలకు మోసం చేయడమే అని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల విషయంలో దేశానికి రోల్ మోడల్ చెప్తూ 75 సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయం ఎండ కొడుతూ మేము అధికారంలోకి వస్తే బీసీలకు న్యాయం చేస్తామని చెప్తున్నటువంటి రాహుల్ గాంధీ మాటలను కూడాఈ రాష్ట్ర ప్రభుత్వం బేకాతర్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనియెడల బీసీలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగడతామని

మిగతా 3లో

# ఆదికృత డీలర్ల వద్దనే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి నికిల్**

**- మాజీ సర్పంచ్ మదగోని రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆదికృత డీలర్ల వద్దనే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలనీ వ్యవసాయ విస్తరణ అధికారి నికిల్ రైతులకు సూచించారు. బుదవారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు వ్యవసాయ విస్తరణ అధికారి నికిల్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం కుళ్లా విత్తనాలను కొని మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ (రైతులకు విశిష్ట గుర్తింపు కార్డు) రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఇట్టి రిజిస్ట్రేషన్ పిఎం కిసాన్, ఫసల్ బీమా, సాయిల్ హెల్త్ కార్డ్స్ మొదలగు ప్రభుత్వ పథకాలకు లింక్ చేయబడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుంది

**- ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు**



చండూరు, మేజర్‌న్యూస్ : తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులు ఆత్మరక్షణ పెరగడంతో పాటు, శారీరక దృఢత్వానికి దోహద పడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 25వ తేదీ ఆదివారం నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు నల్లగొండ  నందు జరిగినవి. ఇట్టి పోటీలలో చండూరు  మండల కేంద్రంకు చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో టి. వేదాన్షి ఒకటవ తరగతి, కె. రిత్విక్ ఏడవ తరగతి, ఎం.మధు శ్రీ 8వ తరగతి ముగ్గురు విద్యార్థులు బంగారు పతకంను, ఎం.ఉదిత్ వెండి పతకంలను సాధించారు. పతకాలను సాధించిన విద్యార్థులను ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్‌ను, సర్టిఫికెట్స్ అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి, పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో  నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ  వెంకన్న, ట్రైనర్ రమేష్, వెంకటేశ్వర్లు, యాదయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ చట్టరక్షణకై కూలీల సమస్యల సాధనకై  ఈ నెల 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదలు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య పోరాటం తోపాటు వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి వందరోజుల పని గ్యారంటీ కోసం తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిధులను క్రమక్రమంగా తగ్గిస్తూ ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు, గత సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా  90 వేల కోట్లు ఖర్చు చేసిన పాలకులు ఈ సంవత్సరం 86 వేల కోట్ల రూపాయలకు తగ్గించిందన్నారు దీంతో కూలీల జాబ్ కార్డులు, పని దినాలు పెద్ద ఎత్తున తగ్గించడం జరుగుతుందన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా  అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, మండల అధ్యక్షులు కల్లూరు కుమారస్వామి, సీనియర్ నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, మెట్టు పరమేశ, కోనేటి రాములు, నరసింహ చారి, నకిరేకంటి రాములు, రెడపాక మల్లయ్య, అరూరి నరసింహ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిందు నీటి సేద్యంతో అధిక దిగుబడి సాధ్యం

**- సహాయ వ్యవసాయ సంచాలకురాలు శాంతినిర్మల**



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లా మోట కొండూర్ మండల కేంద్రములో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అను కార్యక్రమం ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యాదగిరిగుట్ట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు శాంతినిర్మల పాల్గొని మాట్లాడుతూ రైతులు సాగునీటిని ఆదా చేసి, భావితరాలకు అందించా లన్నారు. గడచిన యాసంగిలో, నీటి కొరత వల్ల పలు గ్రామాల్లో వరి పంట దెబ్బతిన్న దృష్ట్యా, వరి విస్తీర్ణాన్ని తగ్గించి ఆరుతడి పంటల సాగు పెంచాలన్నారు. తగ్గిన భూగర్భ జలాల దృష్ట్యా కూడ ఆరుతడి పంటల సాగు అనివార్యమన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన మరియు విస్తరణ సంఘం సభ్యులైన మంతపురి యాదగిరి మాట్లాడుతూ బిందునీటి సేద్యం ద్వార నీటి ఆదాతో పాటు అధిక దిగుబడి సాధ్యమన్నారు. బిందునీటి సేద్యానికి ఉద్యాన శాఖ సబ్సిడీలను అందజేస్తుందన్నారు. బిందునీటి సేద్యంలో చీడపీడలు తక్కువగా ఆశిస్తాయని, తద్వార సస్యరక్షణ ఖర్చులు తగ్గి రాబడి పెరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా 5 అంశాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ వివరించారు. అవసరం మేరకే రసాయనాలను వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, విక్రయ కేంద్రాల్లోని రసీదులను భద్రపరచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని తెలిపారు. అవసరమైనంతనే యూరియా వాడి, సాగు ఖర్చును తగ్గించాలన్నారు. పశువైద్యాధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అనిల్ కుమార్, బి.రాజా మధుశేఖర్, మండల వ్యవసాయాధికారి రమాదేవి వ్యవసాయ విస్తరణ అధికారులు సురేష్, వెంకటేశ్, శివాని,  మాజి సర్పంచ్ ఐలయ్య,  అభ్యుదయ రైతు లు కంచి మల్లయ్య, సిద్ధా రెడ్డి, యెల్లారెడ్డి, రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని వంక మామిడి గ్రామానికి చెందిన 14నెలల షేక్ ఐరా క్యాన్సర్‌తో బాధపడుతూ ఆస్పత్రి లో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం చేయించలేక ఆమె తల్లిదండ్రుల పడుతున్న ఇబ్బందులపై పలువురు దాతలు స్పందించి సమకూర్చిన మొత్తం రూ.61,000 ఆర్థికసాయాన్ని బుధవారము బీబీనగర్ లోని ఎయిమ్స్ హాస్పిటల్ లో ఉన్న ఐరా తల్లిదండ్రు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎ షరీఫ్, సురివి శివకుమార్ గౌడ్, కాసుల బాలకృష్ణ గౌడ్, బొడిగె శివ, సుంకరి బాలు, దాసరి లింగస్వామి, పాలెం దుర్గాప్రసాద్ గౌడ్, లంగారు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్ర పరిశ్రమ ఎగుమతుల పై అవగాహన సదస్సు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : జగదీష్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో టెక్స్ టైల్స్ రంగంలోని అంతర్జాతీయ ఎగుమతులను పెంపొందించుటకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టై అండ్ డై హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఈ ఎగుమతుల ప్రమోషన్ కార్యక్రమం వల్ల పోచంపల్లి చేనేత వస్త్ర పరిశ్రమ వారసత్వ నైపుణ్యాలను కాపాడుకోవడంతోపాటు తద్వారా స్థానిక ప్రజల ఆర్థిక అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. జిఐ ట్యాగ్ ఉన్నటువంటి పోచంపల్లి ఇక్కత్ టెక్నాలజీని మరింత ప్రాచుర్యంలోకి తేవడం ద్వారా ప్రాంతీయ ప్రజలు సమూహంగా సమిష్టిగా ప్రయోజనం పొందవచ్చుని అన్నారు. ఆర్ టిడిపిఎస్ బి.శాస్త్రి మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమలను ఎగుమతులను చేయడానికి ఉత్పత్తిదారులకు కావలసిన వివిధ సర్టిఫికేషన్ విధివిధానాలను గూర్చి వివరించారు. టై అండ్ అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఎగమతులు పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా చేనేత వస్త్రాలకు వ్యాపారులకు వ్యాపారంతో పాటు అభివృద్ధి చేకూరుతుందని ఇలాంటి అవకాశాలపై వ్యాపారులు అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడి శ్రీనివాస్, డిఐసి సూపరిండెంట్ జంగయ్య, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, తడక యాదగిరి, అంతర్జాతీయ ఎగుమతుల ఎక్స్పోర్ట్స్ డాక్టర్ శ్రీదేవి, శివకుమార్, బాలకృష్ణ, జగదీష్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో దీపిక, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# కొండపైన చింతపండు దొంగలు పట్టివేత



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన బుధవారం తెల్లవారుజామున 10 చింతపండు బస్తాలను దొంగతనంగా కారులో తీసుకెళ్తున్న సురక్షలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సుమారు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో కారులో (ఏపి09ఏడబ్ల్యూ3254) చింతపండు బస్తాలను వేసుకొని వెళ్తుండగా అక్కడున్న పోలీసు సిబ్బంది గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వెంటనే రంగంలోకి దిగిన దేవస్థానం అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేపడుతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా డిఇఓ భాస్కర్ శర్మ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్నటువంటి ఇద్దరు సిబ్బంది చింతపండు బస్తాలను కారులో తీసుకెళ్తుండగా తమ దేవస్థానంలోని ఎస్ పి ఎఫ్ సిబ్బంది, పోలీసులు గమనించి పట్టుకున్నారని తెలిపారు. వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అదేవిధంగా శాఖ పరమైన విచారణ జరుగుతున్నామని దోషులు ఎవరైనా ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి బీఆర్ఎస్, కమ్యూనిస్టు కళ్లెం కృష్ణ పార్టీలు వేరువేరుగా ఈ అంశంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. పాపట్ల నరహరి మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో ఎక్కడా అవినీతి, అక్రమాలు జరగలేదు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని స్వామివారి పులిహోర ప్రసాదములో వేసే చింతపండు ఆలయంలో ఉన్న అధికారుల పర్యవేక్షణలో దొంగతనాలు జరుగుతుందని, ఈవో రెగ్యులర్గా లేకపోవడం వలన దొంగతనాలు జరుగుతున్నాయని పాపట్ల నరహరి అన్నారు. చింతపండు దొంగిలించిన విషయంలో తక్షణమే పెద్ద ఎత్తున విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దీని వెనక కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. దీని వెనుక ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న సిబ్బంది చింతపండు బస్తాలను తీసుకెళ్తున్న సమయంలో సీసీ కెమెరాల కేబుల్‌లను కూడా కట్ చేసినట్లు సమాచారం.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్ణయించిన కమీషన్ తీసుకొని రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు విక్రయించాలని సూచించారు. రైతులు ఎక్కడపడితే అక్కడ కాకుండా గుర్తింపు పొందిన డీలర్ల నుండే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్, ఎంపిడిఓ వ్యవసాయ అధికారులు గణేష్, కృష్ణ, సందీప్, అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

అంగీకరించడం పట్ల ఆమె కృతజ్ఞత తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందికి అదనంగా వీరు తోడవుతారని, అందువల్ల నకిలీ విత్తనాల పై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఖమ్మం ఇతర ఆంధ్ర ప్రాంతం నుండి నకిలీ విత్తనాలు రావడానికి అవకాశం ఉందని, వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, అంతేకాక పత్తి,ఉద్యాన విత్తనాలపై దృష్టి పెట్టాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు వ్యవసాయాధికారుల దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ సహకారం తీసుకుని వారిని కట్టడి చేయాలని చెప్పారు. రాత్రి సమయాలలో కల్తీ విత్తనాలు అమ్మే వారు బృందాలుగా ఏర్పడి తిరుగుతారని, దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, సరైన సమాచారం పోలీస్‌కు అందజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. నకిలీ విత్తనాలమ్మే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ఈ. వ్యవసాయ సీజన్ లో అందుబాటులో ఉన్న విత్తనాలు, తదితర వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు, హాజరయ్యారు.

# కల్వలపల్లిలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వలపల్లి గ్రామంలో పంట మార్పిడి విధానంపై బుదవారం పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహా గౌడ్ రైతులకు అవగాహన కల్పించారు. పంట మార్పిడి చేసినట్లయితే భూమి సారవంతం అవుతుంది అన్నారు. పెట్టుబడి ఖర్చు తగ్గుతుందనీ తెలిపారు. రైతులు పత్తి విత్తనాలు కొనేముందు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. బిల్లులపై ముద్రించిన వివరాలు విత్తన ప్యాకెట్ పైన ముద్రించి ఉన్నదా లేదా చూసుకోవాలని కోరారు. దళారులను నమ్మి మోసపో వద్దనీ, మరియు మంచి వర్షాలు పడిన తర్వాత భూమిలో పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని, తొందరపడి విత్తనాలు విత్తుకోకూడదన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు రైతు ఆధార్ కార్డు నెంబర్‌తో పాటు ఆధార్‌కు లింకు ఉన్న ఫోన్ నెంబర్‌ను వ్యవసాయ విస్తరణ అధికారి వద్దకు తీసుకువచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల అమ్మే వ్యక్తుల పై పిడి యాక్ట్

## - సిఐ రామకృష్ణారెడ్డి






మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని విత్తన దుకాణాలలోని విత్తనాలను, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాజుతో పాటు బుధవారం పరిశీలించారు. స్థానిక విత్తన దుకాణాల్లోని వచ్చిన వరి విత్తనాలను, కంపెనీలను, రకాలను, స్టాక్ రిజిస్టర్‌లను, బిల్ బుక్కులను, సర్టిఫికెట్లను, లైసెన్సులను పరిశీలించారు. మండలంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లుగా ఎవరైనా గుర్తించినట్లయితే తమ దృష్టికి తీసుకుని రావాలని అట్టి వారి పై నేరుగా పీడీ యాక్ట్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇతర దుకాణాల డీలర్లు రామ్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, చలసాని ప్రసాద్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

రాబోయే అన్ని ఎన్నికల్లో బుద్ధి చెబుదామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి యాదగిరి, వల్ల కీర్తి శ్రీనివాస్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, ఉపాధ్యక్షులు సుంకరబోయిన శివ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి అల్లి చంద్రయ్య, ఆడం తిరుపతి గౌడ్, కొవ్వూరి హరిబాబు, గంజి మల్లేశం పాల్గొన్నారు.

# కుమారి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు

## - పందిరి నాగిరెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : ములకలపల్లి కుమారి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరంలోటు అని కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వట్టెపు సైదులు, మిట్ట గనుపుల ముత్యాలు, దేవరం వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో టేకు శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త గంధం సైదులు, తిమ్మారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మారెడ్డి వీర రాఘవరెడ్డి, పోటు దుర్గారావు, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తిరుమలగిరి మాజీ ఎంపీపీ జెగ్రిపోతుల యాదగిరి శోభారాణి, సిపిఎం హుజూర్ నగర్ పోసనబోయిన హుస్సేన్, సీనియర్ నాయకులు ములకలపల్లి సీతయ్య, మండల కార్యదర్శి సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ నీరుకొండ శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రులను ప్రభుత్వం ఆదుకోవాలి

## అంబటి వెంకటేష్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేముల కొండ గ్రామంలోని గ్రామ పంచాయతీలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని డిఎఫ్ఓ అధికారి రాజారాం సమక్షంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు అంబటి వెంకటేశం మాట్లాడుతూ చెరువులో చేపలు పట్టడానికి జనరల్ బాడీ సమావేశం నిర్వహించ డం జరిగిందని ఈ సమావేశంలో పూర్తిస్థాయిలో సభ్యులందరూ హాజరై మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకే చేపలు పట్టడానికి తీర్మానం చేశామని తెలిపారు మా సంఘం సభ్యులందరి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ చెరువులో చేపలు పట్టడానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు. వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి చెందాలంటే సొసైటీ ఎన్నికలు జరిగితే గ్రూపులు లేకుండా అందరం కలిసికట్టుగా ముందుకు పోయి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రభుత్వం అధికారులు స్పందించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు త్వరగా జరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంబటి యాదగిరి అంబటి రమణయ్య పూస లక్ష్మయ్య దీటి నరసింహులు గంగదారి శ్రీను అంబటి సతీష్ అంబటి మల్లమ్మ అంబటి భాగ్యలక్ష్మి అంబటి శ్రీను అంబటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు బాధితులకు అందజేసిన ఎస్ఐ

## - వారంలో 5 సెల్ ఫోన్లు రికవరీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గుర్తించి బుదవారం బాధితుల కు అందజేసినట్లు మునుగోడు ఎస్సై ఇరుగు రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాలకు చెందిన నలుగురు నేరేడుగొమ్ము హరిప్రసాద్(మునుగోడు), ఖంభంపాటీ లింగమ్మ (నల్గొండ), వడ్డేపల్లి గోవర్ధన్ (పలివెల), వర్కాల స్వామి(బోడంగిపర్తి) సెల్‌ఫోన్లు పోగొట్టుకొని సీఎస్‌లో ఫిర్యాదు చేశారన్నారు. మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోతే పీఎస్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సెల్ పోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలనీ బాధితులకు సూచించారు. పోగొట్టుకున్న బాధితుల వివరాలు సీఈఐఆర్ పోర్టర్ నమోదు చేసి ట్రేస్ చేసి బాధితుల సెల్ ఫోన్లను గుర్తించిన కానిస్టేబుల్ నోముల బాలాజీని ఎస్ఐ అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానంతో స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్లను అందజేసినందుకు బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సౌకర్యార్థం అండర్ పాస్‌లను నిర్మించాలి

## - మంత్రి, శాసనమండలి చైర్మన్‌లకు వినతిపత్రం అందజేసిన సిపిఐఎం ప్రతినిధి బృందం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల జాతీయ రహదారి పై కొత్తగా నిర్మించే అండర్ పాస్ వే బ్రిడ్జితో పాటు అదనంగా మరో రెండు చోట్ల నిర్మించి ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలకు సిపిఎం బృందం, వ్యాపారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి అధనపు అండర్ పాస్ వేల నిర్మాణం పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.అదే విధంగా మండలంలో అర్హులైన వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పెద్ద కాపర్తి చెర్వు నుండి చిన్న కాపర్తి వరకు పిల్లాయిపల్లి కాల్వ తవ్వే పనులు పొడిగించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి,మండలి చైర్మన్‌లకు రైతులతో కలిసి వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, లోడే విష్ణుమూర్తి, గణేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీజే వాహనం సీజ్

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణంలోని రామాపురం వద్ద ఎటువంటి పోలీస్ పర్మిషన్ లేకుండా అధిక సౌండ్‌తో డిజే పెట్టి సౌండ్ పోల్యూషన్‌కు పాల్పడిన ఏపి 20వై8173 నెంబర్ గల డిజే వాహనం డ్రైవర్, యజమాని యల్లావుల వేణుగోపాల్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతాంగ సమస్యలే ప్రభుత్వ ప్రధాన ఎజెండా

## - మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి, శాసనమండలి చైర్మన్

## - చిట్యాల మార్కెట్‌కు రాజకీయ ఉద్దండులు చైర్మన్‌లుగా పని చేశారు









చిట్యాల, మేజర్‌న్యూస్ : రైతాంగ సమస్యలే ప్రధాన ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,రాష్ట్ర డైయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 21 వేల కోట్లు ఒకేసారి రైతు రుణమాఫీ చేశామని, వరి నాట్లకు ముందే రైతులకు రైతు భరోసా వేస్తామని ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఎక్కువ సాగు చేస్తున్నందున ఇక్కడే ఆయిల్ ఫామ్ కంపెనీ నిర్మాణం చేపడతామన్నారు. 2.83 వేల మెట్రిక్ టన్నులు వరి పండించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాం ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టే ఉద్దేశముతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టామని రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు అప్పులు తీరుస్తూనే సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కోరిక మేరకు నార్కట్‌పల్లి మార్కెట్ సబ్ సెంటర్‌కు నిధులు మంజూరు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ సుదీర్ఘమైన చరిత్ర కలిగిందని ,ఈ మార్కెట్ కమిటీకి 1985లో తాను వైస్ చైర్మన్ గా , 87 లో ఒక సంవత్సరం చైర్మన్ గా కూడా పని చేశానని, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సిపిఐఎం సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ పక్ష నేత నర్రా రాఘవరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారని ,మునుగోడు సమితి ప్రెసిడెంట్ గా పనిచేసిన ఇమ్మడి నరసయ్య కూడా ఈ మార్కెట్ కు చైర్మన్ గా పని చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన చిట్యాల మార్కెట్ ప్రతిష్టను కాపాడవలసిన బాధ్యత నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీపై ఉన్నదని అన్నారు. రైతు భరోసా ను పది రోజుల్లో రైతులకు ఖాతాలో జమ చేసే విధంగా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా త్వరలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ చిట్యాల మండలంలోని ఎనిమిది గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్లో ఉన్నందున, వ్యాపార సౌలభ్యం కోసం ఆ గ్రామాలను చిట్యాల మార్కెట్ కమిటీలో చేర్చాలని మంత్రిని కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రజాపాలన అందించే దిశగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, మంత్రుల ప్రత్యేక పర్యవేక్షణలో పరిపాలన కొనసాగుతున్నదని, చిట్యాల జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం విషయమై జాతీయ రహదారి సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి,నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, డైరెక్టర్ లతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజార్ల శంబయ్య, పోకల దేవదాసు, సుంకరి మల్లేష్ గౌడ్, కాటం వెంకటేశం నర్రా మోహన్ రెడ్డి, గుడిపాటి లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య యాదవ్, మారగోని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, తేరట్పల్లి హనుమంతు, బెల్లి సత్తయ్య, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న సమస్యల పై వినతిపత్రం అందచేత



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీయాదవ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిప్యూటి సూపరిండెంట్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో సిసి కెమెరాలు పనిచేయడం లేదని, 50 సంవత్సరాల క్రితం మిర్యాలగూడ బస్టాండ్ కట్టడం జరిగిందిని, అప్పుడు ఉన్న వసతులు మాత్రమే ఉన్నాయి అన్నారు. బస్టాండ్ పై భాగాన పెచ్చులూడి ప్రయాణికుల మీద పడటంతో ప్రయాణికులు ప్రమాదాల భారిన పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ బస్సులు బస్టాండ్ ఆవరణలో రాత్రిపూట నిలుపుతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు ఆర్టీసీ అభివృద్ధి చేయాలని, ప్రయాణికులకు వసతులు కల్పించాలని,బస్తాండ్‌ను విస్తరించాలన్నారు. బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలవడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భారతి, బీసీ సంఘం నాయకులు కిరణ్,ప్రవీణ్,సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రేగు బాల నరసయ్య పిలుపునివ్వడం జరిగింది. స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నార్తుల ఆకలి తీర్చిన మహానీయుడు, సంక్షేమానికి నాంది పలికిన యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి మహిళలకు ఆస్తిలో సగం హక్కు ఇచ్చి మహిళా సాధికారతకు నాంది పలికిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముకర్ల శ్రీశైలం యాదవ్, భువనగిరి పార్లమెంట్ అడా కమిటీ సభ్యులు తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, పెద్ద కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు సిస రాజు, కుమార్ గౌడ్, బండ కింద కృష్ణ, చోల్లేరు గ్రామ శాఖ అధ్యక్షులు ఒదిగల బిక్షపతి, శివరాత్రి కిష్టయ్య, దుర్గ పతి కృష్ణ, బంధువుల అండాలు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** విశ్వవిఖ్యాత, నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ



ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిడిపి మండల పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించినారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వీరమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి పందుల రాములు, పట్టణ అధ్యక్షులు సైదులు, తెలుగు యువత అధ్యక్షులు బొడ్డు పల్లి శ్రీశైలం, బొడ్డుపల్లి సత్తయ్య, నిమ్మల సత్యనారాయణ, పందుల నరసింహ, కొంపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, రాములు, అలెగ్జాండర్ పాల్గొన్నారు.

**మిర్యాలగూడటౌన్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, కళాప్రపూర్ణ, పద్మశ్రీ అందుకున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా జడ్‌పి మాజీ చైర్మన్ రవికుమార్, తెదేపా మాజీ రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, పిఎసిఎస్ చైర్మన్ జడ శ్రీరాములుయాదవ్, తిరందాసు విష్ణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాఉలర్పించాఉ. ఈ సంద ర్భంగా వారు ఎన్టీఆర్ చేసిన కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామలింగయ్య యాదవ్, గాయం ఉపేందర్‌రెడ్డి, పాతూరి ప్రసాద్, రాములుగౌడ్, తెదేపా సీనియర్ నాయకులు మాన్యనాయక్, పట్టణ నాయకులు శ్రీనివాస్, రసూల్, జయ రామాచారి, నాగులు, హుస్సేన్, సయ్యద్, నరసింహాగౌడ్, సైదులు,సుబ్బారావు పాల్గొన్నారు.



**కోదాడ :** తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్



అని పలువురు కాకతీయ సేవాసమితి సభ్యులు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి సేవా సమితి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తన పాలనలో ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ రామారావు, గంట సత్యనారాయణ, మాధవరావు, జనపనేని కృష్ణారావు, కాకర్ల వెంకటేశ్వరరావు, ముంద్ర రవికుమార్, మేకల వెంకట్రావు,కర్రీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గృహానికి పూల మాలు ఏసీ నివాళులర్పించి కేకును కట్ చేసి పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంల శ్రీనివాసరావుతో పాటు నియోజకవర్గంలోని పలువు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక



రామారావు జయంతి వేడుకలు మున్సిపల్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారము ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ మాజీ అధ్యక్షులు బడుగు దానయ్య, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మీసాల నరసింహ, నార్ల రాజు యాదవ్, భారత ఆంజనేయులు, భారత భూషణ్, గంజి కృష్ణ, రామిడి జంగారెడ్డి, చిలువేరి శంకర్ దాస్, కుక్కల గణేష్, పొన్న గణేష్ పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తేనే చర్యలు తీసుకుంటాం

అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని ఉల్సైపాలెం శివారులో గల సర్వేనెంబర్ 145లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ప్రదేశాన్ని పోలీస్,రెవిన్యూ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాగ్యానాయక్ మాట్లాడుతూ అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా మట్టిని తరలించే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వం నిర్ధేశించిన నియమాల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

## ధాన్యం వేగంగా తరలించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం నిర్ధేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. బుధవారం తిరుమలగిరి మండలం కొక్యతండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లను 600 చదరపు అడుగులలో మాత్రమే నిర్మించుకుంటేనే 5లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. ఇస్లావత్ యాకమ్మ, ఇస్లావత్ జగన్‌లు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్..**

ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొక్యాతండ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఇప్పటి వరకు ఎన్ని లోడ్లు వెళ్లినాయి ఇంకా ఎన్ని లారీలు అవసరం ఉంటాయని నిర్వాహకులని అడగగా ప్రతి రోజు 3 లారీల లోడ్లు పంపుతున్నామని ఇప్పటి వరకు 34 లోడ్ల ద్వారా మొత్తం 11,064 క్వింటాల ధాన్యం మిల్లులకి తరలించామని తెలిపారు. ఈ రోజు నుండి అదనంగా 3 లారీలను పంపిస్తామని ప్రతి రోజు 6 లారీలు ధాన్యం లోడ్ చేసి మిల్లులకి తరలించాలని కలెక్టర్ నిర్వహకులకి ఆదేశించారు. తదుపరి తిరుమలగిరి మార్కెట్ యార్డ్ పరిశీలించి ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని త్వరగా ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, సివిల్ సప్లై డియం ప్రసాద్, ఎంపిడిఓ ప్రసాద్, ఏపిఎం మధు, ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి కిరణ్, సెంటర్ ఇంచార్జి సురేందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పీగా రవీందర్ రెడ్డి

## శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నర్సింహ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న నాగేశ్వర్‌రావు బదిలీ ఆయన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి ఉత్తమమైన సేవలు అందించాలని కోరారు. బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పీ నాగేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. దీర్ఘకాలం జిల్లా పోలీసు శాఖలో సేవలు అందించినందుకు ఎస్పీ నాగేశ్వర్‌రావును అభినందించారు.

# ఈ నెల 30న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

## – తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మిక సమస్యలను తెలుసుకొని అనంతరం వారి ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు. వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, మాజీ ఎంపిటిసి దయ్యాల లక్ష్మి, కార్మికులు కుమ్మేటి సునీత, సప్పిడి బాలమ్మ, రంగ గంగమ్మ, తోటకూరి లక్ష్మి, ముద్దసాని పద్మ, పన్నాల హరిత, రంగ శోభ, రంగ మనమ్మ, దుర్గం లక్ష్మి, మిరియాల కలమ్మ, దయ్యాల ఉమా, అమ్మగంటి సరిత, దుర్గం బాలమ్మ, సత్తమ్మ, భాగ్యరేఖ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబులు అన్నారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్య శాలను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి పలు సమస్యలు గుర్తించి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఆర్ఎంవో అధికారి డాక్టర్ రవికుమార్ దృష్టికి తీసుకవెళ్లగా వారు డాక్టర్స్ కొరత ఉందని ఖాళీగా ఉన్న డాక్టర్స్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆసుపత్రిలో ఉండాల్సిన సిబ్బంది కన్నా వివిధ విభాగాల్లో 47 మంది సిబ్బంది తక్కువగా ఉన్నారని వాటిని దృష్టిలో ఉంచుకుని పోస్టులను భర్తీ చేయాలన్నారు. 24 గంటలు వైద్యసేవలు అందేలా సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రస్తుత వర్షాకాలం సీజనల్ నేపథ్యంలో వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డివైఫ్ఐ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, ఉపాధ్యక్షులు రామాల అనిలన్, సహాయ కార్యదర్శి గొబ్బి అబ్రహం, పట్టణ కమిటీ సభ్యులు పాలపాటి నరసింహారావు,తాటికొండ కిషోర్,నక్కినబోయిన శంకర్ పాల్గొన్నారు.

# ఆఫ్రికన్ ప్రతినిధులను ఆకట్టుకున్న పోచంపల్లి చేనేత కళ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సాంస్కృతిక వారసత్వం, ఇక్కత్ చీరల నేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన భూదాన్ పోచంపల్లి చేనేత కళ, టూరిజం పార్క్ ఆఫ్రికన్ డెలిగేట్ మన్ననలు పొందింది.కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా బుధవారం ఆఫ్రికా ఖండంలో 15 మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాలకు చెందిన 30 మంది సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ లు పోచంపల్లి టూరిజం పార్క్ ను సందర్శించి, స్థానిక సంస్కృతి, కళలతో, మ్యూజిక్ తో మమేకమయ్యారు. ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులో పరిశీలించిన అతిథులు, నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. “ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకత కంటెస్టెంట్‌లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు.అనంతరం గ్రామంలోని కళా పునర్వి యూనిట్ ని వారు సందర్శించి చీరల తయారీని పరిశీలించారు. కొంతమంది చీరల షాపింగ్ చేశారు. శతాబ్దాలు గడిచిన మూలలు మరువని యోవానీ నాయుడు యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్‌గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటనలో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. దక్షిణాఫ్రికా దేశంలోని డర్బన్ నివాసి. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు, సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. నాయుడు సైంటిస్ట్‌గా పని చేస్తున్న వెస్ట్రన్ , ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్‌ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్‌కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రులు అందరూ అకౌంటెంట్ లు. వారి ప్రోత్సహంతో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మామిండ్ల దశరథం, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి,సీఐ రాములు ,ఎస్ఐ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కూరెళ్ల శ్రీరాములు కోరారు. బుధవారం స్థానిక గాంధీనగర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ జనాభాలో లో 18 శాతం ఉన్నటువంటి మాదిగ సామాజిక వర్గం నుండి ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే దశబ్దాలుగా వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మెంట నగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరెళ్ల రాములు, మెంట యాదగిరి, పల్లె భిక్షం, కూరెళ్ల నర్సింహా,మెంట నర్సింహా, కూరెళ్ల యాదగిరి, కూరెళ్ల పక్కీర్, కూరెళ్ల ఎల్లయ్య, మెంట శ్రీశైలం, కూరెళ్ల రాములు, మేడి అచ్యుతం, వస్తుప్పుల కృష్ణ, యాదగిరి, కూరెళ్ల మల్లమ్మ, కొమురమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు సాయిబాబా ఆశీస్సులు పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి సాయిబాబా దేవాలయ వార్షికోత్సవ వేడుకలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే .రవీంద్ర కుమార్‌ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, దేవరకొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టివియన్ రెడ్డి, పిఏ పల్లి మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జిని విద్యసాగర్ రావు,ఎల్లంకి. అశోక్,బాదేపల్లి. నీరంజన్, యం.డి.ఖాలేద్, వందనపు ఆంజనేయులు, సిమర్ల శ్రీను యాదవ్,నల్ల .శంకర్,ఎర్ర .వెంకటయ్య,జక్కుల .వెంకటయ్య,తంగేళ్ల .శ్రీనివాస్,వెంకట్ రాములు,ధన్ రాజ్,ఆలయ కమిటి ఛైర్మన్ మంచి కంటి.ధనుంజయ,తడకమల్ల .శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు బుధవారం ఉదయం గవ్యాంత పూజలు, వాస్తు పూజ ,వాస్తు హెూమము, సహస్ర మోదక లక్ష్మీ గణపతి ,లక్ష్మీ కుబేర సహిత సుదర్శనహవనములు, హెూమము, నీరాజనం, మంత్రపుష్పములు, పూజ అనంతరము తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం పూజా కార్యక్రమాలు తీర్థప్రసాద వితరణ అనంతరము అల్పాహారం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ధనుంజయ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం నారాయణ సేవ పేరున మహా అన్నదానం, రాత్రి అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ గల 400 పై గోమాతలను సందర్శించి ముక్కోటి దేవతలను సందర్శించిన సంతృప్తిని పొందండి అని ఆయన అన్నారు. సనాతన హిందూ సంప్రదాయాలను పునఃశ్చరణ చేసుకొని ఆనందమును పొంది, బాబ ఆశీర్వాదమును ప్రాప్తులు కాగలరని ఛైర్మన్ తెలిపారు.

# నేటి బాలలే రేపటి క్రీడాకారులు ఎండి అప్రోజ్


వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవికాల శిక్షణ శిబిరాన్ని బుధవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అప్రోజ్ సందర్శించి క్రీడాకారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి క్రీడాకారులని అంతేకాకుండా చదువుతోపాటు క్రీడలు ఆడడం వల్ల మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ క్రీడాకారులు మంచి క్రీడాకారులుగా కావాలని కోరారు అదేవిధంగా హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నాక్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని వారికి తోచిన సహాయ సహకారాలు అందించి మాలాంటి దాతలను గుర్తించి క్రీడాకారులకు ఏదో రకంగా స్నాక్స్ అందజేస్తున్నారని ఈసందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు పోలపాక బిక్షపతి నాగేల్లి వలి గట్టు రాజు విజయ్ సునీల్ వ్యాయామ ఉపాధ్యాయులు గంధమల్ల స్వామిరాజ్ సమ్మర్ క్యాప్ ఇంచార్జ్ పోలేపాక సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండలంలోని వర్రిగూడెం గ్రామ అధ్యక్షుడిగా కడియాల అశోక్‌ను నియమిస్తూ ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాసరావు బుధవారం బీసీ భవన్‌లో నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలకు ఐక్యతతో ముందుకు కొనసాగాలని,52శాతం ఉన్న బీసీలకు రాష్ట్రంలో,దేశంలో దక్కవలసిన వాటా అందడం లేదని, న్యాయంగా రావాల్సిన వాటా కోసం బీసీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి, రాయల వెంకటేశ్వర్లు,గూడెపు దీపా, చేపూరి నరసింహాచారి, కాల్వ వెంకటేశ్వర్లు,యుగంధ రాచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మచారి, కోలపాటి వెంకటేశ్వర్లు, కర్నె కృష్ణ, అన్నదానం గోపి, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి

## అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాద పద్మార్చన సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఈ దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

నే రేడుచర్ల,మేజర్‌న్యూస్ః రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితై అట్టి ఫర్టిలైజర్ షాపుల యజమానులపై చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని తహ ల్ధార్ సురగి సైదులు, ఎస్ఐ రవీందర్,మండల వ్యవసాయ అధికారి జీవీద్‌లు అన్నారు.బుధవారం మండలంలో జయలక్ష్మి ఫరిలైజర్ షాపును వారు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు లైసన్స్ కలిగి ఉన్న ఫల్టిలైజర్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయాలని వారు అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే సమాచారం అందించాలన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ః పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు మిర్యాలగూడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సహకారంతో 74వ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. మంచుకొండ సత్తెమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మంచుకొండ నరసింహానిర్మలరాణి, లయన్స్‌క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ యానగండ్ల లింగయ్య కళావతి పెళ్లిరోజు సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో బి.ఎమ్ నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, ఏచూరి మురహరిభాగ్యలక్ష్మి, క్యామ వెంకటేశం, సింగు రాంబాబు, కోల సైదులు, భాస్కర్, కర్ర రామిరెడ్డి, గుంటూరు జనార్ధన్, ఎల్‌ఎన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శాస్త్రీయమైన ఆలోచనలతో దేశాన్ని ముందుకు నడపాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు
### - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః శాస్త్రీయమైన ఆలోచనలతో దేశాన్ని ముందుకు నడిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు.బుధవారం సిపిఐ పట్టణ మహాసభ నాయకులు మామిడి వెంకయ్య, సుందరి పద్మ,జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా సిపిఐ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐది క్రియాశీలక పాత్ర అని అన్నారు. నిజమైన దేశభ క్తిని మొదటి నుండి కమ్యూనిస్టులు నిరూపించు కున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, ధూళిపా ధనుంజయనాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరీ, మండవ వెంకటేశ్వర్లు, ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, సోమగాని కృష్ణ, మామిడి నరసయ్య, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, చక్రాల స్టాలిన్, చెనగాని సైదులు, పొనుగుపాటి వాసుదేవరావు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఎండకి,వానలకు రక్షణగా ఇచ్చే పెద్ద గొడుగులను ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం చిరువ్యాపారులకు అందచేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను మాట్లాడుతూ విపరితమైన ఎండలకు, చిన్నచిన్న వాన చినుకులకు కూడా తమ యొక్క చిరువ్యాపారాలను కొనసాగించడానికి గొడుగులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు వల్లపుదాసు కృష్ణ, కోడిమెల లక్ష్మణ్, పిల్లి శివశంకర్, కలాం సంపత్‌కుమార్,దగ్గుపాటి రమేష్, కల్లూరి రాజేష్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీయువకులు పట్టుదలతో ముందుకు సాగాలి

### - స్టడీ సెంటర్‌ను నిరుద్యోగత యువత సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని, స్టడి సెంటర్లను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు,ఎస్ఐ ముత్తయ్యలు అన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన హైటెక్ స్టడీ హాల్,రీడింగ్ రూమ్‌లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ప్రిపరేషన్ కావడం కోసం ప్రత్యేకంగా అన్ని సౌకర్యాలతో స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. యువతీ యువకులు మంచి ఏకాగ్రతతతో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం నుండి పోలీస్‌శాఖకు సంబంధించిన నోటిఫికేషన్ వస్తే యువతీయువకులకు ప్రత్యేక శిక్షకులచే కోచింగ్ ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో స్డడీ సెంటర్ నిర్వాహకులు, నిరుద్యోగ యువతీయువకులు పాల్గొన్నారు.

# నకిలీ విక్రయదారుల పై పిడి యాక్ట్ : కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ అనుసంధానంతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఎరువుల డీలర్స్ , విత్తన డీలర్స్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు, తో ఆయిల్ ఫామ్ సాగుపై రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాన కాలం సీజన్ ప్రారంభమవుతున్నందున అందుకు అనుకూలంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫర్టీలైజర్ షాపుల యాజమానులు షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలన్నారు. లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల పట్టిక, విత్తన ప్యాకెట్ల వంటి స్టాక్ వివరాలు, షాపుల ముందు బోర్డుల పై ఉంచాలన్నారు. మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై సంబంధిత మండల వ్యవసాయ అధికారికి తెలియజేసి అట్టి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎరువులు, విత్తనాలు బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . మండల స్థాయిలో వ్యవసాయ అధికారులతో ఎప్పటికప్పుడు రైతులతో సమన్వయం చేసుకుంటూ విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో విత్తనాలు, ఎరువుల కొరత లేదని అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న నకిలీ విత్తనాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ చర్యలు చేపట్టాలన్నారు. విత్తనాలు ఎరువులు స్టాక్ లేదన్న మాట జిల్లాలో ఎక్కడ కూడా రాకుడదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు అధిక మోతాదులో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ప్రభుత్వంచే గుర్తించబడిన



నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విక్రయ సమయంలో సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా కొనుగోలుదారుకు అందించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే షాపు లైసెన్స్ లను రద్దుచేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని సత్యసాయి ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేసి రైతులకు విక్రయిస్తున్న కంపెనీ విత్తనాల వివరాలు తెలుసుకున్నారు. రైతుల కోరిక మేరకు అన్ని కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తన విక్రయ సమయంలో కొనుగోలుదారుకు తప్పనిసరిగా రసీదు అందించాలని, నకిలీ, నిషేధిత విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు విత్తన ప్యాకెట్లను భద్రపరచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే విత్తనాలను విక్రయించాలని, జిల్లాలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉండేలా, ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వంట నూనెల కొరత అధిగమించేందుకు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహించడానికి సబ్సిడీపై మొక్కలు, ఎరువులు, డ్రిప్ ను అందిస్తున్నది. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించుట కొరకు ఎకరానికి రూ.50,918/- వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. మొక్కలు మరియు డ్రిప్ ఇరిగేషన్ మరియు మొదటి నాలుగు సంవత్సరాల పాటు తోటల యాజమాన్యం మరియు అంతరపంటల సాగు కొరకు ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఆయిల్ పామ్ విస్తరణ పథకం క్రింద 3500 ఎకరాలు భౌతిక లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. ఈ లక్ష్యాన్ని చేరుకోడానికి ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, టిజి ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయం తో పని చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ పంటకు ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ పామ్ సాగు ను చేపట్టి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు . కావున భూమి, నీటి వసతి, కరెంట్ సదుపాయం కలిగిన ప్రతి రైతు ఆయిల్ పామ్‌ను సాగు చేసుకోడానికి ముందుకు వచ్చి ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చు కొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవాల్సిందిగా కోరడమైనది. వ్యవసాయ, ఉద్యాన, టిజి ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయం తో గ్రామ మరియు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతులకు ఆయిల్ పామ్ పంట పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలు తమ ఎరువులను అధిక ధరలకు ఇక్కడ కూడా విక్రయించారు విక్రయిస్తే అట్టి వారిపై వీడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు సర్టిఫైడ్ అయిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసుకోవాలన్నారు. నిషేధితమైన విత్తనాలు కూడా విక్రయిస్తే చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం ఈ-పాస్ మిషన్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డీలర్లకు అందజేశారు.తదుపరి ఆయిల్ ఫామ్ సాగు అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి,ఎ డి ఎ నీలిమ, మండల వ్యవసాయ అధికారులు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన కలెక్టర్



పి.ఏ.పల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలో పి.ఏ.పల్లి మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాజీ జడ్పీటీసీ శోభారాణి ఏ.వి.రెడ్డి పిఏసిఎస్ మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శిరస్సువాడ శ్రీనయ్య మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ పుడ్డి ధర్మారెడ్డి పోతెం సహదేవుడు నారాయణదాసు యాదగిరి గొర్ల కొటేశ్, పోతెం కృష్ణయ్య, యం.చిన్నా, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అన్ని విధాలుగా అర్హులైన వంటి వారికి మాలాంటి నిరుపేదలకి ఇల్లు రావడం చాలా సంతోషంకరమని ఇంత పకడ్బందీగా అర్హులైన మమ్ములను ఇల్లు ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవ ఎమ్మెల్యేకి పీ.ఏ.పల్లి మండలం మాజీ జెడ్పిటిసి ఏవిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇండ్ల పట్టాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిర్మించి తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ గురుకుల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ గురుకుల పాఠశాల వెనుక రోడ్డులోని స్థలాన్ని, నాట్కో గృహ నిర్మాణ సముదాయం పక్కనే ఉన్న స్థలాన్ని కూడా పరిశీలించారు. వీరి వెంట డ్యామ్ ఈ.ఈ. మల్లికార్జునరావు, ఫారెస్ట్ రేంజర్ రాఘవేంద్రరావు, ఆర్.ఐ. శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మెరుగైన వైద్యం కోసం తోటి స్నేహితునికి ఆర్థిక సాయం

### - ఆపద్బంధవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో

### 50 కేజీల బియ్యం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి మేకల అనిల్ గత కొంత కాలంగా ఆరోగ్యం బాగా లేదని విషయం తెలుసుకున్న 2006-07 బ్యాచ్‌కి చెందిన తన తోటి స్నేహితులు ఒకరికోకరు మాట్లాడుకుని రూ.15000 రూపాయలు జమ చేసి బుధవారం అనిల్‌కి అందజేశారు. అదేవిదంగా సింగారం గ్రామానికి చెందిన ఆపద్బందవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోడి చంటి తన వంతుగా సహాయం 50 కేజీల బియ్యంను అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన, బియ్యంను అందజేసిన స్నేహితులకు అనిల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ

### - మాదిగ జాతికి దక్కిన గౌరవం

### - అట్టడుగు వర్గాల ప్రజల ఆత్మగౌరవానికి సూచిక

### - సామాజిక ఉద్యమకారులకు దక్కిన గౌరవం





దామరచర్ల, మేజర్‌న్యూస్ : రాజు గాని త్యాగనిత్తికి తక్కిన గౌరవ పత్రిక అల్లు పెరగని సామాజిక విప్లవకారుడు మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంభయ్య మాదిగ భారతదేశంలో మూడు దశ దశాబ్దాల సుధీ రథ సామాజిక ఉద్యమంతో చిన్నపిల్లల రుతంతులు ఇదంతులు వెనకబడిన వర్గాల తరఫున పోరాడి అనేక ఫలితాలు సాధించిన సామాజిక ఉద్యమ విప్లవకారుడు మా అన్న శ్రీ మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ అన్నారు ఇటీవలే పద్మశ్రీ విషయం విదేయం మంద కృష్ణ మాదిగ కు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది మూర్ము చేతుల మీదుగా రాష్ట్రపతి భవనంలో భారతదేశ అత్యంత పురస్కారం పద్మశ్రీ అవార్డు ప్రధానం చేశారు.. ఈ సందర్భంగా యావత్తు మాదిగ జాతి ఆనందోత్సాహంలో మునిగితేలారు.. ఎందుకు అనగా జాతి ఎన్నో కుల వివక్షతకు పని అణిచివేయబడ్డ మాదిగ అని చెప్పుకోవటానికి భయపడే రోజుల్లో అప్పుడు నేనున్నా నా జాతి పక్షాన.. మాదిగ అని పేరు పెట్టుకొని జాతి వివక్షతను జాతి పేరు ప్రపంచ స్థాయిలో తెలిపిన గొప్ప వ్యక్తి.. అలుపెరుగని పోరాట యోధుడు.. అట్టడుగు వర్గాల ఆశ జ్యోతి.. పేదల పెన్నిధి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గత మూడు దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ చేసిన కృషికి ఫలితంగా భారతదేశంలో అత్యంత పురస్కారం పొందుకోవటం ఆనందాన్ని వ్యక్తం చేశారు.. ఆయన చేసిన త్యాగం జాతికి యావత్తు ఉపయోగపడే విధంగా... భారతదేశ బడుగు బలహీన వర్గాలకు... కృషి చేశారని.. కొనియాడారు.

# గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తాం

### - నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారంచిట్యాల మండలంలోని వట్టిమర్తి స్టేజీ నుండి గ్రామంలోకి కోటి పదహారు లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, డైయిరీ చెర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా మోహన్ రెడ్డి, బుర్రి రవీందర్ రెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, కాటం వెంకటేశం, వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా బీసీల వాటా ఇవ్వాలి



మునగాల, మేజర్‌న్యూస్ : బీసీలకు 42% రిజర్వేషన్లపై జీవో జారీచేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. ఈ అంశాన్ని కేంద్రపై నెట్టేసి తప్పించుకుంటే 1000 మంది బీసీ నేతలతో కలిసి ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటాం' అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా హెచ్చరించారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులు, బీసీ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పై ముందు కెళ్లాలని కోరారు. పార్టీల పరంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తున్నారని, అలాకాకుండా చట్టపరంగా బీసీల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ నిర్వహించి ఈ అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు మొగిలిచర్ల సత్యనారాయణ, రావులపెంట రాజబాబు, మేకపోతుల వెంకటేశ్వర్లు, పింగిలి వెంకన్న, గండు నారాయణ, రావులపెంట పరుశురాములు, తుమ్మల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి రైతులను, సైనికులను ఆదర్శంగా తీసుకోవాలి

### - విద్యతోని ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుంది

### - సినీ హీరో సుమన్

### - 180 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత





కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, ముఖ్యంగా రైతులని, సైనికులను ఆదర్శంగా తీసుకొని దేశాసేవకి పునరంకితం కావాలని ప్రముఖ సినీ హీరో సుమన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గస్థాయి, మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎస్‌సి పరీక్షల్లో స్కూల్ టాపర్స్ 180 మంది విద్యార్థులకి బుధవారం కోదాడలో జరిగిన ప్రతిభా అవార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు, బలహీన వర్గాల పేద పిల్లల ప్రతిభ ప్రతిభను గుర్తించి అవార్డ్స్ ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్య ద్వారా గొప్ప స్థాయికి చేరవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, కిట్స్ మహిళా కళాశాల చైర్మన్ నీలా సత్య నారాయణ, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యభాబు, సత్యాన్వేషణ మండలి నిర్వహకులు సురేంద్రబాబు, పబ్బ గీతా, మాధవి, రామ్మూర్తి, వెంకటరమణ పాల్గొన్నారు.